క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కేశవరెడ్డినగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ ఎస్.ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతిహిల్స్, కేశవరెడ్డినగర్, సిర్లాహిల్స్, మీర్‌పేట పోస్టాఫీసు, సీతాహోమ్స్, టీఎస్ఆర్‌నగర్ కాలనీలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి

మంత్రిని కలిసిన ఆలయ డైరెక్టర్లు



మంత్రి సబితారెడ్డితో ఎల్లమ్మ ఆలయ డైరెక్టర్లు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ పాలక మండలి డైరెక్టర్లుగా ఇటీవల నియమితులైన సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డిని నగరంలోని ఆమె నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు జ్యోతి, నాగేశ్వర్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, నవీన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు



జయంతి వేడుకల్లో మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర దేవాలయంలో కన్యకాపరమేశ్వరి దేవీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేయర్‌ను ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగిఉండాలన్నారు. బడంగ్‌పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొనుపునూరి శ్రీనివాస్‌గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శి రామచంద్రమూర్తి, సురేష్‌గుప్త, శ్రీనివాస్‌గుప్త, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులున్నారు.

ఫ్లెక్సీల రగడ..

బీజేపీ నాయకుల అరెస్ట్



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: బీజేపీ నాయకుల ఫ్లెక్సీలను కావాలనే తీసివేస్తున్నారని బడంగ్‌పేట కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న మీర్‌పేట పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాలతో ప్రతిపక్ష నాయకుల ఫ్లెక్సీలను అధికారులు కావాలనే తీసివేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రవికాంత్‌గౌడ్, రాకేశ్, సాయి, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు

ఇబ్రహీంపట్నం: పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు అన్నారు. సోమవా రం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కా ర్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మా ట్లాడుతూ.. కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళా కార్మికులపై వేధింపులకు పాల్పడితే శాఖాపరమైన చర్యలతోపాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్మికులను సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి, కమిషనర్ యూసుఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మురళి, న్యాయవాదులు రవి, మహేందర్ ఉన్నారు.



మహేశ్వరం: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



తుక్కుగూడ: బైక్ ర్యాలీ తీస్తున్న ఏఐటీయూసీ నాయకులు



హుడాకాంప్లెక్స్: నినదిసిస్తున్న నర్సిరెడ్డి తదితరులు

కనీస వేతనాలకై పోరాటం

- కార్మిక సమస్యలపై పోరాటం
- మేడే వేడుకల్లో సీఐటీయూ, సీపీఎం, సీపీఐ, కార్మిక సంఘాల నేతలు
- ఐక్య పోరాటాలకు పిలుపు

బడంగ్‌పేట్: జిల్లా ఎంసీపీఐయూ కార్యదర్శి పురుషోత్తం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిపారు. ఇందిరానగర్ నుంచి రాజీవ్‌గృహకల్ప మీదిగా మల్లాపూర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, సంధ్యారాణి, ఝాన్సీ, మీనా, వీరస్వామి, విద్యార్థి జిల్లా నాయకులు భానుప్రసాద్, బాలాపూర్ మండల అధ్యక్షుడు రాజు, ప్రశాంత్, తదితరులున్నారు.

బాలాపూర్‌లో..

టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్మేటి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్‌లోని ఏఆర్‌సీఐ ఎదుట మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ..కార్మిక సేవలను ప్రపంచమే గుర్తించి మే డే మొదటి తారీఖును వారికి కేటాయించడం జరిగిందన్నారు. కార్మికుల కష్టాలతోనే నవసమాజం నిర్మాణం అయిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ స్టేట్ సెక్రటరీ చంద్రయ్య, గడ్డం అశోక్, తిమ్మని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

బీజేపీది కార్మిక వ్యతిరేక విధానం..

మహేశ్వరం: కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం, మంఖాల్ పారిశ్రామిక వాడ, తుమ్మలూరు ప్లాస్టిక్ పార్కులో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డేను పురస్కరించుకొని జెండాలను ఆవిష్కరించి, బైక్‌ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను తాకట్టుపెట్టి కార్మిక ప్రయోజనాలను కాలరాస్తున్నారని అన్నారు. కనీస వేతనం, పని గంటలు, ఉద్యోగ భద్రత కార్మికుల సంక్షేమం కనీస బాధ్యతగా ఉండాల్సిన ఉన్న కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. కార్మికుల కోసం సీఐటీయూ అనేక పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కవిత, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు పరమేష్,, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



మహేశ్వరం: జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నేత రవికుమార్

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

కార్మికుల హక్కుల రక్షణకు పెట్టుబడిదారి విధానాన్ని అంతం చేద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం, మంఖాల్ పారిశ్రామికవాడ, తుమ్మలూరు ప్లాస్టిక్ పార్కులో ఏఐటీయూసి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండాలను ఆవిష్కరించి, బైక్ ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తెచ్చిందన్నారు. కార్మికుల పక్షాన ఏఐటీయూసి నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దత్తు నాయక్, జిల్లా నాయకులు రాజు, మండల అధ్యక్షుడు పి. దేవేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

తుక్కుగూడ మున్సిపాలిటీలో..

తుక్కుగూడ: మేడే వేడుకలను మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మంఖాల్ పారిశ్రామిక వాడ, హార్డ్‌వేర్ పార్కు, ఫ్యాబ్‌సిటీలో మున్సిపల్ కార్మికులు బైక్‌ర్యాలీ తీసి, జెండాను ఎగురవేశారు. ఐక్యంగా డిమాండ్లు పరిష్కరించుకుందాం అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, శ్రీశైలం, చంద్రయ్య, శంకర్, పరమేష్, శేఖర్, కుమార్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

మేడే వేడుకలను మున్సిపాలిటీలోని మంఖాల్, హార్డ్‌వేర్ పార్కు, ఫ్యాబ్‌సిటీ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి జెండాను ఎగురవేశారు.

కార్మికులకు అన్నదానం

మీర్‌పేట: కార్మికుల దినోత్సవం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో లేబర్ అడ్డా వద్ద 1000 మంది కార్మికులకు అన్నదానం చేశారు. అంతకుముందు కార్మికులతో కలిసి జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, బండి మధు, లేబర్ అడ్డా అధ్యక్షులు పన్నాల సురేష్, ప్రధాన కార్యదర్శి స్వామి, గట్టు వీరయ్య, చేగూరి జగన్, సంగటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి బాబు, కన్వీనర్ పెంటయ్య, యాదగిరిచారి, యాదగిరి, నర్సింహ్మా, బాలకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో...

హుడాకాంప్లెక్స్: కొత్తపేట చౌరస్తాలో కార్మిక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సంఘాలు ఐక్యంగా సమస్యలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జే.తిరుపతి, తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ నాయకులు మొహమ్మద్ సలీం, నాయకులు తార్యానాయక్, సలీం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో..



మీర్‌పేట: జెండావిష్కరణలో సీఐటీయూ నాయకులు



మీర్‌పేట: కార్మికులకు అన్నదానం చేస్తున్న గోపాల్‌రెడ్డి

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



వరిపంటను పరిశీలిస్తున్న జంగారెడ్డి, అధికారులు

కందుకూరు: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం పరిధిలో ఆదివారం రాత్రి వడగళ్లు, ఈదురుగాలులతో కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారులు పరిశీలించారు. పంటలు నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి పరిహారం అందేలా చూస్తామని వారు తెలిపారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, సర్పంచ్ కలమ్మరాజు, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, డైరెక్టర్ ఆనంద్, ఏఈఓ రాఘవేంద్రాచారి, బీఆర్ఎస్ నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు చిర్ర సాయిలు, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు సామయ్య, నాయకులు వెంకటేష్, సదానంద్‌గౌడ్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పిస్తాం

చైర్‌పర్సన్ అనురాధ

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. సోమవారం పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 22వ వార్డు ఇందిరమ్మ కాలనీలో రూ.40 లక్షలు, నవభారత్ కాలనీలో రూ.15 లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులను కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ కోశిక ఐలయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. అదేవిధంగా రాజ్ రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీలో రూ.11 లక్షలతో చేపట్టనున్న బీటీ పనులకు శంకుస్థాపన చేశారు. నవభారత్ కాలనీలో రెండు పార్కుల అభివృద్ధి కొరకు రూ.35 లక్షల నిధులను కేటాయించనున్నామని, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.5 లక్షలను కేటాయిస్తామని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు కాకుమాను మరియమ్మ, కాలనీల అధ్యక్షులు హనుమంతు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్

మహేశ్వరం: యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగారం గ్రామంలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం భజరంగ్‌దళ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, మానసికోల్లాసం పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. నాగారం గ్రామంలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం ఎంపీటీసీ వెంకటేష్, అమీర్‌పేట్, చిన్నతూప్ర, డబీల్‌గూడ గ్రామాల సర్పంచ్‌లు శ్రీశైలం గౌడ్, రఘుపతిగౌడ్, శంకర్, బీజేపీ దళితమోర్చా మండల అధ్యక్షుడు శ్రీశైలం, టోర్నమెంట్ నిర్వాహకులు కుమార్, మాధవ్, శ్రీశైలం, బీజేపీ నాయకులు శ్రీనివాస్, కృష్ణ, కుండె సురేష్, వినోద్, రవితేజ పలువురు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వీరేందర్ గౌడ్, నాయకులు

ఈదురు గాలులు, వడగళ్ల వాన



మీర్‌ఖాన్‌పేటలో నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



దెబ్బతిన్న మొక్కజొన్న పంట

- దెబ్బతిన్న పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు
- పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

కందుకూరు: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం గ్రామాల పరిధిలో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షానికి పంటలు దెబ్బతినగా, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయి. ఈదురుగాలుల ధాటికి గేదెల షెడ్ల పైకప్పులు లేచిపోయాయి. కాగా వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయ పంటలు మొత్తం 37 ఎకరాలకు పైగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు ఏఈ యాదగిరి తెలిపారు. ఆయా గ్రామాల పరిసరాల్లో ఈదురుగాలుల ధాటికి 16 విద్యుత్ స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగినట్లు ఏఈ రమేష్ తెలిపారు. చాలాచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయన్నారు. ప్రస్తుతం మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని బాచుపల్లిలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, స్థానిక సర్పంచ్ యాలాల శ్రీనివాస్‌తో కలిసి ఆయన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కంటి వెలుగు పథకం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు అవసరమైన శస్త్రచికిత్సలు సైతం ఉచితంగా ప్రభుత్వం చేయిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గుండాల సురేష్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, బీఆర్ఎస్ నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామయ్య, కార్యాలయం కార్యదర్శి వెంకటేష్, నాయకులు సదానంద్‌గౌడ్, కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న జంగారెడ్డి

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్

కడ్తాల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమనిమల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆమనగల్లు-రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ శిబిరం, ఈసీజీ పరీక్షా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు డిస్ట్రిక్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, సుధా దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఉచిత సంచార భోజనం అండ్ మీల్స్, అంబలి కేంద్రాలను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రఘుతో కలిసి విద్యాసాగర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, క్లబ్ సభ్యులు నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, లియోక్లబ్ అధ్యక్షుడు రాజేశ్, భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఓంకారం, అంజయ్య, సునంద, సత్యం, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లింగయ్య, గంప శ్రీను, బీచ్యానాయక్, రాజేందర్, జూలూరి రమేష్, మహేశ్, పీఆర్ఓ పాషా తదితరులు ఉన్నారు.



ఉచిత భోజన, అంబలి కేంద్రాలను ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో 1997-98 బ్యాచ్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

కందుకూరు: మండల పరిధిలోని లేమూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1997–98 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. బైరాగిగూడలోని అందుగుల సత్యనారాయణ ఫంక్షన్ హాల్‌లో ఆ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అంతా కలిసి సందడి చేశారు. అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు కేశవులు, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, జగన్మోహన్‌రావు, వెంకట్‌రెడ్డితో పాటు పాఠశాల సిబ్బందిని సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

'తెలంగాణ భరోసా'కు తరలిరండి

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌యాదవ్

కడ్తాల్: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్, ఉపాధ్యక్షుడు మహేశ్, నాయకులు నరేశ్, ప్రశాంత్, యాదయ్య, సిద్ధు, లక్ష్మీబాయి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

వడగళ్ల బాధితులకు పరిహారం అందించాలి

ఎంపీపీ సుకన్య

యాచారం: వడగళ్లతో నష్టపోయిన రైతులు, బాధితులకు తక్షణమే పరిహారం అందించాలని ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. యాచారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల తదితర గ్రామాల్లో నెలకింద కురిసిన వడగళ్ల వానకు పంటలు నష్టపోవడంతో పాటు, దాదాపు 500కు పైగా రేకుల ఇళ్లకు రంధ్రాలు పడి పాడైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళితబంధు పథకం అమలులో అక్రమాలు జరుగుతున్నాయని ఎంపీపీ మాట్లాడుతుండగా.. బీఆర్ఎస్ శ్రేణులు ఆమె ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు జోక్యం చేసుకుని అందరినీ శాంతింపజేశారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీఓ విజయలక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, యాచారం పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య